## రూ. 50 లక్షలతో సూర్య భగవాన్ దేవాలయ నిర్మాణం : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, నవంబరు 7,ప్రభాతవార్త:
పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపైన 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవానుడు దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్‌పూజ సందర్భంగా పటాన్‌చెరు కట్టపైన ఏర్పాటు చేసిన ఛట్ పూజ ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్‌చెరు నియోజకవర్గ నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఉదయం 7:30 గంటలకు సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## సర్వేను పకడ్బందీగా చేపట్టాలి : ఎంపిడివో

**చిన్నశంకరంపేట, నవంబరు 6,ప్రభాతవార్త:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియలో అధికారులు వివరాలను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంబాజీపేట, మడూర్, మిర్జాపల్లి తండా గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ఎలాంటి తప్పు లకు తావివ్వకూడదని ఆయన సూచించారు.



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో దామోదర్



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

## రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**కోహెడ, నవంబరు 7, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని బస్వాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాడి క్లీనర్లు 4 ఉన్నాయని కానీ వాటికి సరిపడా విద్యుత్ సౌకర్యం అందక వైర్ కాలిపోతుందని కలెక్టర్‌కు తెలిపారు. ధాన్యంతో నింపి కుట్టడానికి సూది దారాలు ఇవ్వడం లేదని, తేమ శాతం రాగానే వెంటనే లారీలలో ఎక్కించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ ఏఈ వచ్చి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాడని, రాత్రి వేళల్లో ధాన్యం వద్ద ఉండేందుకు స్ట్రీట్ లైట్లు వేస్తామన్నారు. తేమ శాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. టార్పాలిన్ కవర్లు, సూదిదారాలు తప్పనిసరిగా సెంటర్ ఇన్‌చార్జిలు అందించాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చి ధాన్యాన్ని అమ్ముకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి జయదేవ్ ఆర్యా, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సెంటర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

### ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు

## సమగ్ర ఇంటింటి సర్వే దోహదం

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు7 ప్రభాతవార్త:



సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ రాహుల్ రాజ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాయలి సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ మొదటి నుండి సర్వే నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు పొలాలకు ఉదయం వెళతారు గనకు ఇంట్లో ఉన్న సమయంలో తొందరగా వెళ్లి సర్వే నిర్వహించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్‌లను జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమీషనర్ గణేష్ రెడ్డి, తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు చేసిన ధానాన్ని

## అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధానాన్ని అదే రోజు సాయంత్రం లోపు రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ నిర్వాహకులను ఆదేశించారు. డిఎస్‌ఓ తనూజ, సివిల్‌సప్లై డిఎం ప్రవీణ్, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యాతో కలిసి చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూరు, ఇబ్రహీంపూర్ పిపిసి సెంటర్లను, బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్లలోని ఆర్‌ఆర్సి రైస్ మిల్లు, రేగులపల్లి పిపిసి సెంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం ఎఫ్‌ఎ క్యూబ్ ప్రకారం చూసి కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లు,ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్, పాడి క్లీనర్లు సరిపడా ఉండేలా చూడాలన్నారు. కొనుగోలుకు సరిపడా గోనెసంచులు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం రవాణకు అవసరం అయ్యే వాహనాలను ఏర్పాటు చేయాలని సివిల్ సప్లైయి డిఎం ప్రవీణ్‌ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఏ రోజు జరిగిన కొనుగోళ్లకు సంబంధించి అదే రోజు ఓపిఎంఎస్‌లో ఎంట్రీ చేసి రైతులకు రెండు రోజుల్లో డబ్బులు చెల్లించేలా చూడాలని ఆదేశించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ చిత్రంలో డీఎస్ఓ తనూజ

## హుస్నాబాద్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 6, ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని 3,4,5,18వ వార్డులలో ఒక్కో వార్డుకు రూ.50 లక్షల చొప్పున రూ.2 కోట్లతో రోడ్లు, మరుగుదొడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో రైజ 50 లక్షల చొప్పున ప్రతీ వార్డులో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని బుగడజంగాల కాలనీలో ఇందిరమ్మ పేరుమీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటుచేసి చౌరస్తాను మరింత అభివృద్ధిచేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలోని ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలోని అంబేద్కర్, నాగారం, కరీంనగర్ చౌరస్తాల అభివృద్ధికి రూ.50లక్షల చొప్పున కేటాయించి అభివృద్ధి చేస్తామని, ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి ఇదివరకే 18 కోట్ల టెండర్ పూర్తిచేసి పనులు చేసేందుకు సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. హుస్నాబాద్‌లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎసిపి, ఆర్డీవో, మార్కెట్, లైబ్రరీ, మున్సిపాలిటీ కార్యాలయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేదా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో ప్రారంభించాలని కార్యాచరణ చేస్తున్నట్లు వివరించారు. హుస్నాబాద్ ప్రాంతంలో చిరకాలం గుర్తుండిపోయే కార్యక్రమాలు రానున్న రోజుల్లో చేయబోతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుచేయడానికి ఇండస్ట్రియల్ ఎండితో కలసి స్థల పరిశీలన చేశామని, దీంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతానన్నారు. దేశానికే దిక్సూచిలాగా రాష్ట్రంలో కుల గణన సర్వేజరుగుతోందని, ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ మనుచౌదరి

### ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహిస్తాం

#### కలెక్టర్ మనుచౌదరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబసర్వేను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. ఇదివరకే మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పంతో పట్టణంలోని ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్ పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. సర్వేను ఈ నెల చివరికల్లా పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తాం

### ఎండి వేణుగోపాల్

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని సెట్విన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సెట్విన్ కార్పొరేషన్ ఎండి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన జహీరాబాద్ పట్టణంలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డితో కలసి వేణుగోపాల్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిరుద్యోగ యువతకు సేవలందిస్తున్న సెట్విన్ సంస్థ రాష్ట్రంలోని జహీరాబాద్, హుస్నాబాద్, నల్గొండ, జడ్చర్ల, మహబూబ్‌నగర్ పట్టణాలలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణ కేంద్రాల్లో యువతకు ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, ఏసి రిఫ్రిజిరేటర్, మొబైల్ సర్వీస్, కంప్యూటర్ తదితర కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఒక కోర్సులో 40 మంది విద్యార్థులతో ఒక బ్యాచ్ ఏర్పాటు చేస్తామన్నారు. కోర్సులు పూర్తిచేసుకున్న యువతకు సెట్విన్ తరపున ఉద్యోగ ప్లేస్‌మెంట్, జాబ్‌మేళా నిర్వహించి ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జహీరాబాద్‌లో ప్రారంభించే శిక్షణ కేంద్రంలో ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్, మొబైల్ సర్వీస్, కంప్యూటర్ కోర్సులలో ఇన్‌స్ట్రక్టర్లుగా శిక్షణ అందుకునేందుకు డిగ్రీ పూర్తిచేసి అనుభవజ్ఞులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న సెట్విన్ కార్పొరేషన్ ఎండి వేణుగోపాల్

ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలని సూచించారు. ఎంపికైన వారికి నెలకు రూ. 17 వేల నుంచి రూ. 20 వేల వేతనం చెల్లిస్తామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 సెంటర్లలో 60 కోర్సులతో 20 వేలమంది యువత శిక్షణ అందుకోనున్నారన్నారు. త్వరలో ప్రీ ప్రైమరీ టీచర్స్ కోర్సులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్‌లో 10 ఎకరాల స్థలంలో న్యాక్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి వద్దకు ప్రతిపాదనలు పంపామని, సిఎం ఆమోదం రాగానే భవనాలు నిర్మించి యువతకు మరిన్ని కోర్సులతో శిక్షణ అందిస్తామన్నారు.

## సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్

**సిద్దిపేట అర్బన్, నవంబరు 7, ప్రభాతవార్త:**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్‌లు ఇంటింటికీ స్టికర్‌లను అతికించే ప్రక్రియ, కుటుంబ వివరాల సేకరణను మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ గురువారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 34,35వ వార్డులలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గృహాల వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. సంబంధిత పెద్దలు లేదా ఎవరు అందుబాటులో ఉంటే వారు ఇంటి సభ్యుల వివరాలను అందించాలన్నారు. సర్వే చేసే ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




ఇంటికి అతికించిన స్టికర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్


## వట్‌పల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**వట్‌పల్లి, నవంబరు 7, ప్రభాతవార్త:**
వట్‌పల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలక కమిటీని గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మీశశిరెడ్డి, వైస్ చైర్మన్ మన్నె ఈశ్వరయ్య, డైరెక్టర్లు పాపయ్య, రాజు, ఎండి ఫాజిల్, రాజుగౌడ్, సాయిలు, దిగంబర్‌రావు, హబీబుద్దీన్, భద్రారెడ్డి, సంగమేశ్వర్, లక్ష్మయ్య, నాగయ్య, శ్రీధర్‌లను పాలక వర్గంగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ పాలక వర్గం మరింత అభివృద్ధిపరిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి పనులే వీటికి నిదర్శనమని చెప్పారు. గతంలో ఈ మార్కెట్ యార్డ్‌ను 11 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యార్డ్‌కు మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేలా కృషిచేస్తానని తెలిపారు. అందోల్ నియోజక వర్గంలోని రోడ్ల మరమ్మతు పనులు రూ. 152 కోట్లతో త్వరలో చేపడతానని తెలిపారు. వట్‌పల్లిలో నూతన పోలీస్‌స్టేషన్ భవనం, మండల, తహసీల్దార్ కార్యలయాల ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో రూ .12 కోట్ల నిధులతో 35 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి, భూమి పూజచేయడం జరిగిందన్నారు. వైద్య సేవల కోసం మండలానికి కొత్త అంబులెన్సును ఏర్పాటు చేసామని తెలిపారు. తన తండ్రి ఈ ప్రాంతంలో 30 సంత్సరాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని, తాను ఇక్కడ 33 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, అర్‌డిఓ పాండు, ముఖ్యనాయకులు సంగమేశ్వర్, పార్టీ మండల అధ్యక్షులు రమేష్ జోషి, మాజి జెడ్పిటిసిలు మాజి సర్పంచులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి



వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్న మంత్రి

### వార్తకు స్పందన

## వైద్య విద్యార్థికి అండగా నిలిచిన మంత్రి

### హాస్టల్ ఖర్చుల నిమిత్తం రూ. 1లక్షా 50వేల ఆర్థిక సహాయం

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త :** గత ఆదివారం ప్రభాతవార్తలో సీటు వచ్చినా ఫీజులు కట్ట లేని స్థితిలో గిరిజన విద్యార్థిని అనే శీర్షికతో ప్రచురమైన వార్తకు రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.గురువారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఆయన హుస్నాబాద్ మండలంలోని బల్లునాయక్ తండాకు చెందిన లావుడ్య దేవి అనే విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని పుస్తకాలతో కుస్తీ చేసి నీట్‌లో మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు రాకపోవడం ఆర్థికంగా వెనుకబడి ఉన్న తనకు సిద్దిపేట జిల్లా మిట్టపల్లిలోని సురభి మెడికల్ (ప్రైవేట్ )కళాశాలలో సీటు రావడంతో డాక్టర్ కావాలనే తన కళను నెరవేర్చుకునేందుకు మంత్రి అండగా నిలిచారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినిని తన క్యాంపు కార్యాలయానికి పిలిచిన మంత్రి ఒక సంవత్సరం మొత్తం తన హాస్టల్ ఖర్చుల నిమిత్తం రూ 1లక్షా 50వేల ఆర్థిక సహాయాన్ని (చెక్కు) అందించి ఉదారత చాటుకున్నారు.రానున్న రోజుల్లో తనకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని వారి కుటుంబానికి బరోసా ఇచ్చారు.విద్యార్థిని చదువుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దళితుల భూములకు ఎసరు

### అమ్ముకున్న రియల్ వ్యాపారి



వివాదంలో ఉన్న భూమిని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద రైతులకు, దళితులకు అందించిన పొలాలను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వారి తెలియకుండానే ఆ పొలాలను అతని పేరుకు మార్చుకని దర్జాగా సొమ్ము చేసుకున్నాడు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తొంట వెంకటమ్మ, ఆమె బంధువులకు సర్వే నంబర్ 1179/284, 1179/330, 1179/355లలో 3 ఎకరాల 30 గుంటల లావని పట్టా భూమి ఉంది. ఆ పొలం పక్కనే కరీంనగర్‌కు చెందిన ఓ రియల్ వ్యాపారికి కొంత పొలం ఉంది. లావని పట్టా ఉన్న భూమిని ఎలాగైనా కాజేయాలని పథకం పన్ని తొంట వెంకటమ్మకు చెందిన భూమిని ఆమె సంతకాలు లేకుండా రాజకీయ పలుకుబడితో రియల్ వ్యాపారి తన పేరుపైకి మార్చుకున్నాడు. అంతటితో ఆగకుండా ఆ భూమిని ఇతరులకు అమ్ముకొని లక్షల రుపాయలను సొమ్ము చేసుకున్నాడు. గతంలో సస్పెండ్ అయిన ఓ ఆర్డీవో అధికారితో కుమ్మక్కై లావణి పట్టా భూమిని అతనిపైకి మార్చుకున్నాడని బాధితురాలు గత జూన్ నెలలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు గురువారం చిన్నశంకరంపేట రెవెన్యూ అధికారులు ఆర్ఐ రాజు, సర్వేయర్ దుర్గాభవానిలు దళితుల పొలాలను పరిశీలించారు. పూర్తి విచారణ అనంతరం నివేదిక కమిషన్‌కు అందించనున్నట్లు వారు తెలిపారు.

## కులగణనకు ప్రజలు సహకరించాలి : తహసీల్దార్

**నర్సాపూర్ రూరల్, నవంబరు 7,ప్రభాతవార్త:** ప్రజలు కులగణన సర్వేకు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. గురువారం మండల పరిధి లింగాపూర్ గ్రామంలో కులగణన సర్వే ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ కుల గణన ఉంటుందని, ఈ కుల గణన ద్వారా తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడ కుల గణనకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులంటే ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా ?

### -ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కొల్చారం, నవంబర్ 7 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులంటే ఇంత పక్షపాతమా అని, భేషరతుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండలంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడినసుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్ గ్రామాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యాన్ని తూకం చేశారు. అనంతరం కోనాపూర్ మాజీ సర్పంచి, రంగంపేట సొసైటీ వైస్‌చైర్మన్ మోత్కు మల్లేశం, ఎమ్మెల్యే సునితా రెడ్డి స్వగృహానికి ఆహ్వానించి తేనేటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం సునితా రెడ్డిని మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల గౌరీ శంకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, సీఈవో నవీన్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు సంతోష్ రావు, రవితేజా రెడ్డి, ఆంజనేయులు, రవీందర్, వెల్మకన్నె ఎల్లేశం, కలాలి మల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

Main-IV(MDK)-NOV 7:Main-IV(MDK)-NOV 7.qxd 11/7/2024 8:43 AM Page 1



## కొమురవెల్లి మల్లన్న కళ్యాణానికి ఏర్పాట్లు



సిపి డా॥అనురాధకు స్వామి వారి మహాప్రసాదం అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి మహాప్రసాదాన్ని గురువారం సిద్ధిపేట సిపి కార్యాలయంలో సిపి డా॥అనురాధకు ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఎఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీరామ్, రవి కుమార్, వీరేశలింగంల చేతుల మీదుగా అందజేశారు. డిసెంబరు 29న జరిగే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిపితో చర్చించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ టెంపుల్ పరిసర ప్రాంతాలలో పనిచేయని సిసి కెమెరాలను వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## కవి, గాయకుడు రత్నంకు అభినందనలు

**కొమురవెల్లి, నవంబరు 7, ప్రభాతవార్త:** సాంస్కృతిక కవి గాయకులు పిన్నింటి రత్నంకు మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపి ఆర్థిక సహాయంతో పాటు బియ్యం గురువారం అందజేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి, గాయకులు పిన్నింటి రత్నం రచనలలో రెండు పాటలను ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రగతిపథంలో ప్రజాపాలన పుస్తక సంకలనంలో చోటు దక్కడంతో నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిదని మాటపాటల ద్వారా ప్రజలను ఎంతో చైతన్యవంతం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజా చైతన్య పాటలు రాయలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లం బాలయ్య, కాయిత శ్రీనాథ్‌రెడ్డి, దండు నర్సింహులు, ఎర్పుల కృష్ణ, సున్నం కనకయ్య, పాశం యాదగిరి, కాగిత అగంరెడ్డి, శ్రీనివాస్, అక్కం మల్లయ్య, కొమ్ము రాములు, ఎర్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



కార్పొరేటర్ పుష్పనగేష్ ఇంటికి స్టిక్కరు అంటిస్తున్న ఎన్యూమరేటర్లు

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం మండలంలో బుధవారం ప్రారంభమైన ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం గురువారం కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలోని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఇంటికి ఎన్యూమరేటర్లు స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఈ నెల 8 వరకు ఇండ్లకు స్టిక్కర్లు అంటిస్తారని, 9వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు ఇండ్లకు చేరుకుని కుటుంబ వివరాలను సేకరిస్తారన్నారు. ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యులు తమవంతు సహకరించాలని సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యూమరేటర్లు తప్పిదాలు లేకుండా నమోదు చేయడంతో పాటు వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. సందేహాల నివృత్తికి ఎన్యూమరేట్లు సూపర్‌వైజర్లు, కమీషనర్‌ను సంప్రదించాలని కార్పొరేటర్ పుష్పనగేష్ సూచించారు.

## ఎస్ఐను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



ఎస్ఐ కోటేశ్వరరావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** మనూర్ పోలీసు ఠాణాలో ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావును గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు సహకరిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చౌదరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్ సాయిలు, అంజయ్యలు పాల్గొన్నారు. మండలప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని, అందుకు ప్రజలు సైతం తమ వంతు సహకరించాలని ఎస్ఐ కోటేశ్వరరావు మండల ప్రజలకు తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన చంద్రశేఖర్‌రెడ్డి

**సిర్గాపూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన కళ్లెంగారి పోచాగౌడ్ కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుకునేందుకు గురువారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి 60వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేంర కటికె, ఉప్పరి విఠల్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అరటి ఆకుపై సిఎం రేవంత్‌రెడ్డి చిత్రం




**నారాయణఖేడ్‌టౌన్, నవంబరు7, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణానికి చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమర్ ఆరటి ఆకుపై రేవంత్‌రెడ్డి ముఖ చిత్రాన్ని గీసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అరటి ఆకుపై సిఎం బొమ్మను చిత్రీకరించిన గుండు శివకుమార్ ప్రతిభను మెచ్చుకుని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అరటి ఆకుపై సిఎం చిత్రం

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలి

-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



రాయిన్‌పల్లి ప్రాజెక్టులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్ రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయిన్‌పల్లి గ్రామంలో రాయిన్‌పల్లి ప్రాజెక్టులో 100 శాతం రాయితీపై చేపపిల్లల విడుదల కార్యక్రమం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో 1 లక్షా 13 వేల 672 చేపపిల్లలను 1 లక్షా 80 వేల రూపాయల ఖర్చుతో విడుదల చేసినట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100 శాతం రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని, మత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువ చేసే వాహనాలను 40 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువుల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. చేప పిల్లలను పెంచి వాటి ద్వారా ఉపాధిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మానెగాళ్ల రాంకిష్టయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖాధికారి మల్లేశం, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ఐ లక్ష్మణ్, మత్స్యశాఖ సిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్, మల్లేష్, జయరాం, యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రికులకు చైర్మన్ మధ్యాహ్న భిక్ష

**మనూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రమైన గాణగాపూర్‌కు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చెందర్ కర్ణాటకలోని హుమ్నాబాద్‌లో మధ్యాహ్న భిక్ష (మధ్యాహ్న భోజనం) ఏర్పాటుచేసి భక్తులతో కలిసి భోజనంచేశారు. భక్తులతో కలిసి మచెందర్‌స్వామి వారిని స్మరిస్తూ కొంత దూరం పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు వెంకటరామిరెడ్డి, డాక్టర్ అమృత్, రవీందర్ నాయక్, వినోద్ పాటిల్, బిరధర్ దత్తు, శివకుమార్, జ్ఞానేశ్వర్ రెడ్డి, అంజుగౌండ, పండరి యాదవ్, ప్రభాకర్, గంగారం, హర్షవర్ధన్‌రెడ్డి, కుశప్ప, మహేష్, ఉమేష్, నగేష్, సత్యనారాయణ, శరణప్ప, జగన్నాథ్, వీరన్న తదితరులు ఉన్నారు.

## కులగణనలో విధిగా వివరాల నమోదు



ఎన్యూమరేటర్‌కు సర్వే పత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద నవంబరు 7, ప్రభాతవార్త:** కులగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వివరాలను విధిగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. కులగణనకు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు తమవంతు సహకరించాలని సూచించారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన వారి వివరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నమోదు చేయించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వేలో ఎన్యూమరేటర్లకు, కుటుంబాల సభ్యులకు తమవంతు సహకారం అందించి సర్వేలో నియోజకవర్గం రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సింఁగ్‌రావు పాటిల్ గుండేరావు పాటిల్ అనిల్ పాటిల్, సంజీవ్ పాటిల్, దేవరెడ్డి, సంతోష్, సచిన్ పాటిల్, అంబ్రేష్, హన్మంతు, రహీమ్, పండరి, నర్సింఁగ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొడిచాన్‌పల్లి పాఠశాల విద్యార్థులు ఆయా విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో నవ్యశ్రీ మెదక్ తరపున పాల్గొని గెలుపొందిందన్నారు. ఖమ్మంలో జరుగబోయే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయిందని, హుస్నాబాద్‌లో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్‌లో వంశీ, అక్షయలు ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్ధిపేట జిల్లాలో జరుగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తలపడతారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## యాప్‌లో వివరాలు విధిగా నమోదు చేయాలి



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

**సిర్గాపూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో గురువారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం, ఎండిఎం మెసేజ్‌లు పంపడం, ఎఫ్‌ఆర్‌ఎస్ 100 శాతం నిర్వహించడం, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, యుడిఐఎస్‌ఈలో విద్యార్థులను అప్‌డేట్ చేయడం తెలంగాణ పాఠశాల విద్యా యాప్‌లో అన్ని వివరాలు అప్‌డేట్ చేయడం చూస్తూ ఉండాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ శ్రీనివాస్ సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉండాలని వివరించారు.

## చిమ్నాపూర్ పంచాయితీని పరిశీలించిన డిఎల్‌పిఓ

కంది, నవంబరు 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిమ్నాపూర్ గ్రామాన్ని గురువారం డిఎల్‌పిఓ అనిత పరిశీలించారు. గ్రామంలోని పంచాయితీ కార్యలయంలోని రికార్డులను, పంచాయితీ కార్యాలయం, గ్రామంలోని ఆయా వీధులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే తమ ఆరోగ్యాలు తమ అదుపులో ఉంటాయని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం తేవాలి

**నారాయణఖేడ్, నవంబర్ 7 ప్రభాతవార్త:** హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం తేవాలని ఎఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్‌రోడ్డులో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం కార్మికుల కొరకు సంక్షేమ చట్టం అమలుచేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామాలీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించి చిన్న చూపు చూస్తుందన్నారు. సంక్షేమ చట్టంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి వయస్సురీత్యా వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. హమాలీ కార్మికులు పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించి వారికి ప్రత్యేకనిధిని కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో భాస్కర్ వెంకట్, సాయిలు, లక్ష్మయ్య, పోచయ్య, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను గురువారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

### -ఆలయ ఈఓపై ఎమ్మెల్యే ఆగ్రహం...

ఆలయ ఈఓ చంద్రశేఖర్‌పై ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించినట్లు సమాచారం. ఆలయానికి వచ్చే భక్తులు, సిబ్బంది, పనిబాటల వారి పట్ల ఈఓ అతిగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో తీరు మార్చుకోవాలని ఈఓను ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలుస్తోంది.

# మంజీరా పైప్‌లైన్ లీకేజితో రోడ్డుపై వృథాగా తాగునీరు



శేరిరాంరెడ్డి గూడెంలో ట్యాంక్ నుంచి వృథాగా పోతున్న నీటి దృశ్యం



రోడ్డుపై వృథాగా పారుతున్న మిషన్ భగీరథ నీరు

**చౌటకూరు, నవంబరు 7, ప్రభాతవార్త:** తాగునీరు (మంజీరా జలాలు) వృథాగా రోడ్డు పాలవుతున్నా గ్రామీణ నీటిసరఫరా శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని శేరిరాంరెడ్డి గూడెం గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు గ్రామ శివారులో రక్షిత మంచినీటి ట్యాంక్‌ను నిర్మించారు. మిషన్ భగీరథ తాగునీటి పథకం నుంచి గ్రామానికి మంజీరా జలాలు సరఫరా చేస్తున్నారు. ప్రతి రోజు మంజీరా జలాలతో ఈ ట్యాంకును నీటితో నింపుతున్నారు. తక్కువ సామర్థ్యంతో నిర్మించిన ట్యాంకులో నీటిని నింపిన అనంతరం సరఫరాను నిలిపివేయాల్సి ఉంటుంది. అయితే ఆర్‌డబ్లుఎస్ అధికారులు, మిషన్ భగీరథ పథకం తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తున్న సిబ్బంది పట్టించుకోక పోవడంతో మంజీరా జలాలు వృథాగా రోడ్డు పాలవుతున్నాయి. రెండుగంటల వ్యవధిలో నీటితో నిండిపోయే ట్యాంకులోకి రేయింబవళ్లు నీటితో నింపుతుండటంతో ట్యాంక్ పరిసరాలను బురదమయంగా మారి పరిసరాలను దుర్గంధంగా మారుతున్నాయి. సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి శేరిరాంరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన మంజీరా పైప్‌లైన్ లీకేజీ కావడంతో శుద్ధి చేసిన జలాలు వ్యవసాయ పొలాలకు పారుతున్నాయి. పైప్‌లైన్ కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రాత్రి వేళలో అటుగా వచ్చే వాహన చోదకులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మంజీరా జలాలు వృథా కాకుండా, లీకేజి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు హితవు పలుకుతున్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### 61.50 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ



అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో 61.50లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌లు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్వాహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో సిసి రోడ్లు, ఉజిడిల నిర్మాణానికి ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో చెకుముకి పోటీలు



పాపన్నపేటలో చెకుముకి పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం చెకుముకి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు. కార్యక్రమంలో పాపన్నపేట జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు అంజాగౌడ్, కృష్ణకాంత్, మోహన్‌రావు, వేణుగోపాల్, నర్సింహులు, శ్రావణ్, కవిత, నాగసాన్‌పల్లి పాఠశాల ఉపాధ్యాయులు రామ్ కిషన్, అశోక్‌కుమార్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రోషన్‌రెడ్డి

**నిజాంపేట్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మీర్జాన్‌పేట్ గ్రామంలో గురువారం జరిగిన నూతన వస్త్రాలంకరణ శుభ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యువనేత, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తనయులు మహారెడ్డి రోషన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రాజాగౌడ్ కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమానికి హాజరైన రోషన్‌రెడ్డి చిన్నారులను ఆశీర్వదించి రాజాగౌడ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ సంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ వార్డు సభ్యులు మల్లేశం, నాయకులు జనార్ధన్‌రెడ్డి, మేకల సాయిలు, చిన్న కిష్టయ్య, నారాగౌడ్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాస్మెటిక్ చార్జీల పెంపు హర్షణీయం

**మనూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు హర్షణీయమని ఎస్‌సి, ఎస్టి నాయకులు, మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు రవీందర్, రాథోడ్ నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు. వసతిగృహాల్లోని విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల 65వేల 705 మంది విద్యార్థులు లబ్దిపొందుతారని ఆనందం వ్యక్తంచేశారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి విద్యను అందుకుంటున్న బాలబాలికలకు 950 రూపాయల నుంచి 1330 రూపాయలకు, 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 రూపాయల నుంచి 1540 రూపాయలకు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలు, 3వ తరగతి నుంచి 7వ తరగతి బాలికల కాస్మెటిక్ చార్జీలు 55 రూపాయల నుంచి 175 రూపాయలకు, 8వ తరగతి నుంచి 10వ తరగతి బాలికలకు 75 రూపాయల నుంచి 275 రూపాయలకు, 3వ నుంచి 7వ తరగతి బాలురకు కాస్మెటిక్ చార్జీలను 62 రూపాయల నుంచి 150 రూపాయలకు, 8వతరగతి నుంచి 10వతరగతి విద్యార్థులకు 62 రూపాయల నుంచి 200 రూపాయలకు పెంచడం అభినందనీయమన్నారు.

## కులగణనలో లింగబలిజగా నమోదు చేసుకోండి

**న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తారీఖు నుండి కుటుంబ సమగ్ర సర్వేలో వీరశైవులు తమకులం పేరును వీరశైవ లింగాయత్/లింగబలిజగా నమోదు చేసుకోవాలని, కోడ్ నంబర్ 115గా రాయించాలని మండల వీరశైవ లింగాయత్ గౌరవాధ్యక్షులు గార్లపల్లి శివరాజ్, మండల అధ్యక్షులు హోత శివరాజ్‌లు మండల లింగాయత్ బంధువులకు సూచించారు. 2009లో జిఓ 16లో 46 బిసి-డి 5గా గుర్తించారని శివరాజ్‌లు గుర్తు చేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**కంగ్టి, నవంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎన్కెమూరి ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకం ఎలా వండుతున్నారో బడిపిల్లలకు ఎలా వడ్డిస్తున్నారోనని మండల ప్రత్యేకాధికారి ఎడిఎ నూతన్‌కుమార్ తనిఖీచేశారు. గురువారం పాఠశాలలో పిల్లలకు వడ్డించే ఆహారాన్ని రుచిచూశారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులకు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ఎడిఎ సూచించారు.

## ఆలయాల భూమి పూజలో చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నమ్లిమెంట్ తండాలో సేవాలాల్ మహారాజ్, దుర్గాభవాని మాత ఆలయ నిర్మాణాల కొరకు గురువారం నిర్వహించిన భూమి పూజా కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పండిత్ నాయక్, ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్ పండరి, మాజీ ఉపసర్పంచ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఠాణాను సందర్శించిన డిసిపి

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పోలీసు ఠాణాను మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ గురువారం ఆకస్మింగా సందర్శించారు. పోలీసు ఠాణాలోని రికార్డులను పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మియాపూర్ ఎసిపి నరసింహారావు, ఇన్స్‌పెక్టర్ జగన్నాథ్, ఎఎస్ఐ శశికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.